# Sri Anjaneya Dandakam

# శ్రీ ఆంజనేయ దండకం

శ్రీ ఆంజనేయం ప్రసన్నాంజనేయం

ప్రభాదివ్యకాయం ప్రకీర్తి ప్రదాయం భజే

వాయుపుత్రం భజే వాలగాత్రం భజేఽహం పవిత్రం

భజే సూర్యమిత్రం భజే రుద్రరూపం భజే బ్రహ్మతేజం

బటంచున్ ప్రభాతంబు సాయంత్రంబు నీ

నామసంకీర్తనల్ జేసి నీ రూపు వర్ణించి నీమీద నే

దండకం బొక్కటింజేయ నూహించి నీ మూర్తినిం

గాంచి నీ సుందరం బెంచి నీ దాసదాసుండనై

రామభక్తుండనై నిన్ను నే గొల్చెదన్ నీ

కటాక్షంబునన్ జూచితే వేడుకల్ జేసితే నా

మొరాలించితే నన్ను రక్షించితే అంజనాదేవి

గర్భాన్వయా దేవ నిన్నెంచ నేనెంతవాడన్

దయాశాలివై చూచితే దాతవై బ్రోచితే దగ్గరన్



TeluguRush.com

నిల్చితే తొల్లి సుగ్రీవుకున్ మంత్రివై స్వామి

కార్యార్థమై యేగి శ్రీరామ సౌమిత్రులం జూచి

వారిన్విచారించి సర్వేశు పూజించి యబ్భానుజున్

బంటు గావించి యవ్వాలినిన్ జంపి

కాకుత్థ్సతిలకున్ దయాదృష్టి వీక్షించి

కిష్కింధకేతెంచి శ్రీరామ కార్యార్థమై లంక

కేతెంచియున్ లంకిణిన్ జంపియున్ లంకయున్

గాల్చియున్ భూమిజన్ జూచి యానందముప్పొంగ

యాయుంగరంబిచ్చి యారత్నమున్ దెచ్చి

శ్రీరామునకున్నిచ్చి సంతోషునిన్ జేసి సుగ్రీవుడా

యంగదా జాంబవంతాది వీరాదులన్ గూడి

యాసేతువున్ దాటి వానరానీకముల్ పెన్మూకలై

దైత్యులన్ ద్రుంచగా రావణుండంత కాలాగ్ని

రూపోగ్రుడై కోరి బ్రహ్మాండమైనట్టి యా శక్తినిన్ వేసి

యా లక్ష్మణున్ మూర్ఛనొందింపగా నప్పుడే నీవు

సంజీవినిన్ దెచ్చి సౌమిత్రికిన్నిచ్చి ప్రాణంబు



TeluguRush.com

రక్షింపగా కుంభకర్ణాదులన్వీరులన్ బోరి శ్రీరామ
బాణాగ్ని వారందరిన్ రావణున్ జంపగా నంత
లోకంబులానందమై యుండ నవ్వేళలందున్
విభీషణున్ వేడుకన్ దోడుకన్ వచ్చి పట్టాభిషేకంబు
చేయించి సీతామహాదేవినిన్ దెచ్చి శ్రీరాముతోజేర్చి
అయ్యోధ్యకున్ వచ్చి పట్టాభిషేకంబు
సంరంభమైయున్న నీకన్న నాకెవ్వరున్ గూర్మి
లేరంచు మన్నించినన్ శ్రీరామభక్తి ప్రశస్తంబుగా
నిన్ను సేవించి నీ నామకీర్తనల్ జేసితే
పాపముల్బాయునే భయములున్ దీరునే
భాగ్యముల్ గల్గునే సకల సాంరాజ్యముల్ సకల
సంపత్తులున్ గల్గునే వానరాకార యో భక్తమందార
యో పుణ్యసంచార యో ధీర యో వీర నీవే
సమస్తంబు నీవే మహాఫలముగా వెలసి యా
తారక బ్రహ్మమంత్రంబు సంధానమున్ జేయుచున్
స్థిరముగా వజ్రదేహంబునున్ దాల్చి శ్రీరామ శ్రీరామ


TeluguRush.com

యంచున్ మనఃపూతమైన యెప్పుడున్ తప్పకన్
తలతు నా జిహ్వాయందుండియున్ దీర్ఘదేహంబు
త్రైలోక్య సంచారిపై రామ నామాంకితధ్యానిపై
బ్రహ్మపై బ్రహ్మతేజంబునన్ రౌద్ర నీ జ్వాల కల్లోల
హా వీరహనుమంత ఓంకార శబ్దంబులన్
క్రూరసర్వగ్రహానీకమున్ భూత ప్రేతంబులన్ పిశాచ
శాకినీ ఢాకినీ మోహినీ గాలిదయ్యంబులన్ నీదు
వాలంబునన్ జుట్టి నేలన్ బడన్ గొట్టి నీముష్టి
ఘాతంబులన్ బాహుదండంబులన్
రోమఖండంబులన్ ద్రుంచి కాలాగ్నిరుద్రుండపై
బ్రహ్మప్రభాభాసితంబైన నీదివ్య తేజంబునున్ జూచి
రారోరి నా ముద్దు నరసింహ యనుచున్
దయాదృష్టి వీక్షించి నన్నేలు నాస్వామి యో
ఆంజనేయా నమస్తే సదా బ్రహ్మచారీ నమో
వాయుపుత్రా నమస్తే నమస్తే నమః ||


TeluguRush.com